www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com

Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 21 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13,మంగళవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 21 | Rangareddy | Editor : Yela Purushotham | 14,Tuesday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# పరీక్షా ఫలితం ఓ మలుపు మాత్రమే..! గమ్యం కాదు.!

**ఫెయిల్ అయినా మరో అవకాశం ఉంది.!!**

**పానుగల్ ఎస్ఐ సి కురుమయ్య**

వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 13(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు): ఆదివారం నాడు ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పానుగల్ ఎస్ఐ సి కురుమయ్య పిలుపునిచ్చారు. ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోయినా జీవితం ముగిసిపోదని, అపజయాలను విజయానికి సోపానాలుగా మార్చుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరీక్షలో ఫెయిల్ అవడం అనేది కేవలం ఒక చిన్న ఆటంకం మాత్రమేనని తెలిపారు. ఒకసారి విఫలమైనా పట్టుదలతో మళ్లీ ప్రయత్నిస్తే విజయం సాధించే అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని గుర్తు చేశారు.అలాగే క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని హెచ్చరించారు. ఏ సమస్యకైనా చావు పరిష్కారం కాదని, ప్రతి సమస్యకు ఒక మార్గం తప్పకుండా ఉంటుందని విద్యార్థులకు హితవు పలికారు.పట్టుదలే విజయానికి మూలం అని పేర్కొంటూ, ఓటమిని సవాల్‌గా స్వీకరించి కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. జీవితంలో ఎన్నోసార్లు విఫలమైన తర్వాతే గొప్ప విజయాలు సాధించిన వ్యక్తులు చాలా మంది ఉన్నారని ఆయన ఉదాహరణగా వివరించారు.తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లలపై మితిమీరిన ఒత్తిడి పెంచకుండా, ఫలితాలు ఎలా ఉన్నా వారికి అండగా నిలవాలని ఎస్సై కురుమయ్య కోరారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జీవితం పరీక్షల కంటే చాలా పెద్దది.! నేటి ఓటమి రేపటి విజయానికి తొలి అడుగు కావాలి అని ఎస్సై సూచించారు




నగరనిజం

జిల్లా అనుబంధం

## మహిళా ఉద్యోగుల కోసం టాయిలెట్స్, త్రాగునీటి వసతులు కోరిన గెజిటెడ్ అధికారుల సంఘం




రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 13 (నగర నిజం) :రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. శంషాబాద్ మండలంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు పనిచేసే కార్యాలయాల్లో టాయిలెట్స్ నిర్మాణం, సుమారు 500 ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్ ఓ త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ పరిధిలోని ఏడు అసెంబ్లీ ప్రాంతాల్లో టాయిలెట్స్ ఏర్పాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే వెటర్నరీ క్లినిక్‌లలో మౌలిక సదుపాయాలు, త్రాగునీటి వసతులు కల్పించేందుకు ఇండియన్ ఆయిల్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మడ్నాపూర్ మండలంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ సమావేశం



వనపర్తి జిల్లా,మడ్నాపూర్, ఏప్రిల్ 13 (నగర నిజం) : మడ్నాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ పై సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి రోడ్డు భద్రత కమిటీ, గ్రామ సభ కమిటీ అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశానికి ప్రత్యేక అధికారి ఎం.డి సీరజుద్దీన్ అహ్మద్ హాజరై మండల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఎంపీవో హుస్సైనప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, రోడ్డు భద్రత చర్యలు, గ్రామ సభల నిర్వహణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

## యస్సీ కార్పోరేషన్ రుణాలపై బ్యాంకర్లతో సమావేశం

**యస్సీ కార్పోరేషన్ ఈడి సిరాజుద్దీన్**



వనపర్తి, 13 ఏప్రిల్ (నగర నిజం) : జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యస్సీ కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న యస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025-26కు సంబంధించిన సబ్సిడి రుణాలపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో యస్సీ కార్పోరేషన్ ఈడి సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ ఈ నెల 16వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. దరఖాస్తుల గడువు ముగిసిన వెంటనే సిబిల్ స్కోర్ పరిశీలించి నాన్ ఆపరేటివ్ ఖాతాలను త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు.ఎల్డిఎం మాట్లాడుతూ... బ్యాంకుల ద్వారా నాన్ ఆపరేటివ్ ఖాతాల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో "స్కాలర్స్"విద్యార్థుల సత్తా రాష్ట్ర స్థాయి ర్యాంకులతో మెరిసిన ప్రతిభ

వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 13(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) : ఆదివారం నాడు విడుదలైన ఐ.పి.ఈ - 2026 ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్కాలర్స్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. గత సంవత్సరాల మాదిరిగానే ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసి విజయదుందుభి మోగించారు. కళాశాల శిక్షణా విధానం, అధ్యాపక బృందం కృషి ఈ విజయాలకు ప్రధాన కారణమని విద్యార్థులు పేర్కొన్నారు.

ద్వితీయ సంవత్సర బైపీసీ విభాగంలో బి. మహాలక్ష్మి 993 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అలీషా సాజీ 992, సుస్మిత 991, బాంధవి 990 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో కె. నర్మద 992 మార్కులతో ముందంజలో నిలవగా, కె. శిరిష 991, కె. లలిత 989 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సర సీఈసీ విభాగంలో టి. శ్రావణి 771 మార్కులు సాధించి మంచి ఫలితాన్ని నమోదు చేసింది.

ప్రథమ సంవత్సర ఫలితాల్లో కూడా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో డి. పల్లవి 437 , నిమ్ర అఫ్సిన్‌లో 437 మార్కులు సాధించగా, బి. అక్షయలక్ష్మి 436 మార్కులు సాధించింది. భవ్యశ్రీ 434, కె.యామిని 434,సాత్విక 434,కె.రాజేష్ 434,ఇందు 432,అఖిలాండేశ్వరి 432,గేయశ్రీ 432,అఖిల 432 మార్కులతో మంచి ఫలితాలు సాధించారు.




ఎంపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో ఎ. బన్ని 463 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, జి. హర్షిత 462, శ్రీవర్షినిలో 462 మార్కులు, దివ్యశ్రీ 460 మార్కులు సాధించారు. సీఈసీ ప్రథమ సంవత్సర విభాగంలో ముస్కన్ 406 మార్కులు సాధించింది.

ఈ ఫలితాలు కళాశాల యొక్క క్రమశిక్షణ, నాణ్యమైన బోధన, ప్రత్యేక అధ్యయన ప్రణాళికల ప్రతిఫలంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు క్రమంగా నిర్వహించిన పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులు, సందేహ నివృత్తి సెషన్లు విజయానికి దోహదపడ్డాయని వివరించారు.

ఈ విజయాలు సాధించిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపక బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డా పి. జగదీశ్వర్, డా జి. వరప్రసాదరావు, డా. బి. నాగేశ్వరరెడ్డి, డా. ఎల్. సత్యనారాయణరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో కళాశాల ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## చెలిమి ఫౌండేషన్ ద్వారా 86వ కార్యక్రమం

గజ్వేల్ మండలం, ఏప్రిల్,13 ,(నగర నిజం): బంగ్లావెంకటాపూర్ గ్రామంలోని సల్లూరి మహేష్ కు గత ఎడాది నుంచి ఆరోగ్యం క్షీణించి రెండు కిడ్నీలు పాడై పోగ డయాలసిస్ మీద నె చికిత్స పొందుతు ఉన్నాడు.అతని ఆరోగ్య వైధ్య ఖర్చుల నిమిత్తం కొరకు 11500 రుపాయలు , 3500 రుపాయల నిత్యావసర వస్తువులు మొత్తం కలిపి 15000 రుపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్,ప్రదాన కార్యదర్శి నాగపూరి రమేష్ ,కోశాధికారి దొంతుల ఆనంద్ ,మరియు సభ్యులు ప్రజ్ఞాపూర్ హనుమాన్ టెంటు నర్సింలు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గుంట నక్కల...చేతుల్లో బిఆర్ఎస్ పార్టీ బంది అయ్యింది

**కవితను విమర్శించి చేతగానితనాన్ని బయట పెట్టుకున్న కేటీఆర్**

**కవిత జైలుకెళ్లి పార్టీ అధినేత కేసిఆర్ పరువు కాపాడింది**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ , 13,(నగర నిజం): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చూస్తుంటే పార్టీ గుంట నక్కల చేతుల్లో బందీ అయినట్లు అర్థమవుతుండగా, జాగృతి అధ్యక్షురాలు కవితను విమర్శించి ఆయన కేటీఆర్ తన చేతగానితనాన్ని బయట పెట్టుకున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీకి మనుగడ కష్టం కావడంతోనే కవిత సాహసోపేత నిర్ణయం తీసుకుందని తెలిపారు.అయితే తప్పులను సరిదిద్దుకుంటామని కేటీఆర్ అంటుండడంతో పార్టీ ఓటమికి తామే బాధ్యులమని ఒప్పుకున్నట్లు అయ్యిందని ఎద్దేవా చేశారు.తండ్రిని ఏడిపించొద్దు అనే వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన నాయకత్వ పటిమ, ఆయనలోని బేలతనశీ, చేతగానితనాన్ని బహిర్గతం చేసిందని చెప్పారు.అయితే పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర మనోవేదనలో ఉన్నారని చెప్పడంతో పార్టీ పతనావస్థకు చేరిందనడానికి ఒక స్పష్టమైన నిదర్శనమని అన్నారు.ఈ దారుణమైన పరిస్థితి వస్తుందని కవిత గత ఏడాది కిందటే హెచ్చరిస్తూ కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరినట్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంత మొత్తుకున్నప్పటికీ కేటీఆర్ పట్టించుకోలేదని, ఫలితంగా పార్టీ గుంట నక్కల చేతుల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. తన చేతగాని తనాన్ని జాగృతి అధ్యక్షురాలు కవితపై నెట్టడం తగదని, కేసీఆర్ మానస పుత్రికగా పెంచుకున్న ఉద్యమ పార్టీని, ఈ దయ్యాలు చెరబట్టి జనానికి దూరం చేస్తుంటే కెసిఆర్ తట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ స్వార్థం కోసం పార్టీని బలిపెడతారని, అవసరమైతే తండ్రీకొడుకులను కూడా బలి తీసుకుంటారని కవిత వివిధ సందర్భాల్లో చెప్పినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవితకు పెరుగుతున్న ప్రజాదరణ దృష్టిలో పెట్టుకొని 'జైలుకు వెళ్లిన వాళ్లంతా సీఎంలు కాలేరు' అని కేటీఆర్ తన అక్రోశాన్ని వెళ్ళగక్కినట్లు చెప్పారు. తండ్రి కెసిఆర్ ను రాజకీయంగా కాపాడడానికి ఆడబిడ్డ జైలు జీవితం గడిపితే త్యాగమని అనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైఫల్యాల పరంపరతో ఇంటి ఆడబిడ్డ కవితను దూరం చేసుకున్న కేటీఆర్ ఇప్పుడు పార్టీని కూడా చేజార్చుకుంటున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కవిత 20 ఏళ్లుగా చేసిన ఉద్యమాలు, పోరాటాలు ప్రస్తుతం గుర్తుండకపోగా, కమీషన్ల కోసం పాకులాడే ఫక్తు రాజకీయ పార్టీగా మారిశీదని ఆరోపించారు.సంపూర్ణ వికాస తెలంగాణ కోసం కవిత సాగిస్తున్న ఈ ప్రయాణానికి కేటీఆర్ మద్దతు ఇవ్వడం తప్ప చేయగలిగిందేమీ లేదని వివరించారు.

# ట్రాఫిక్ నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలి

## -సర్పంచ్ మౌనిక ఆంజనేయులు-

**మదనపల్లి గ్రామపంచాయతీ వద్ద శంషాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ**

**పోలీసులతో కలిసి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన సర్పంచ్ మౌనిక ఆంజనేయులు**

**రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు దిశా నిర్దేశం చేసిన శంషాబాద్ పోలీసులు**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 13(నగరనిజం ప్రతినిధి):రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నేరాల నియంత్రణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు





కావాలని మదనపల్లి సర్పంచ్ కృష్ణ మోని మౌనిక ఆంజనేయులు పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులకు సహకరించాలని సర్పంచ్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామపంచాయతీ వద్ద శంషాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు తో కలిసి శంషాబాద్ ఎస్సైలు బాలరాజ్, రఘు ప్రజల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు.... రోజురోజుకు అధికమవుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కారణంగానే రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులతో ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో మార్పు వచ్చేంతవరకు రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నేరాల నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులు చేస్తున్న కృషిని సర్పంచ్ మౌనిక ఆంజనేయులు అభినందించారు. మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడం వల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమవుతోందని శంషాబాద్ ఎస్సైలు బాలరాజ్, రఘు పేర్కొన్నారు. దీనికి తోడు మైనర్లు వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోజు రోజుకు అధికమవుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్యను నిర్మూలించాలంటే ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని ఎస్సైలు బాలరాజ్, రఘు అభిప్రాయపడ్డారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వాళ్ళు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, అన్నింటికీ మించి మద్యం సేవించి వాహనాలు నడపరాదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు, ఉపసర్పంచ్ పబిత రాజు నాయక్, పంచాయతీ వార్డు సభ్యులు గోపాల్, కృష్ణ,నవీన్, అనిల్ గౌడ్, దేవీ రవీందర్ తో పాటు పంచాయతీ కార్యదర్శి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాల్సిందే

## ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాల్సిందేనని సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో సర్పంచ్ గొడ్డేండ్ల హేమలత శ్రీహరి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఇట్టి గ్రామసభకు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు... రోడ్డు సేఫ్టీ గురించి ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. రోడ్డు దాటేటప్పుడు గానీ రోడ్డుపైన వెళ్లేటప్పుడు గాని జాగ్రత్తగా చూసి నడవాలన్నారు. డ్రైవింగ్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. ఎండాకాలంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శాంతి,భద్రతలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తేజ్ సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, వార్డు సభ్యులు అఖిల సాయి, అంగన్వాడీ టీచర్ అమరావతి, సీసీ జయ, వివిధ సంఘాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**విద్యార్థులు సమాజంలో పురోగతి సాధించాలి**

**ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రాధిక**

**ఉల్లాసంగా, ఉత్సాహంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం**






ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : విద్యార్థులు మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో పురోగతి సాధించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక విద్యార్థులకు సూచించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాహిత్యంశాలలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీ, వ్యాసరచన, డిబేట్ మరియు కవిత పోటీలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా విద్యార్థులకు పాటలు, ఐదు నిమిషాల స్కిట్, జానపద నృత్యం మరియు వెస్ట్రన్ నృత్యాలపై పోటీలు నిర్వహించారు. క్రీడాంశాలలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్ అంశాలపై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్.రాధిక మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజంలో పురోగతి సాధించాలని సూచించారు. కళాశాల వార్షికోత్సవంలో భాగంగా కళాశాల గత విద్యా సంవత్సరంలో సాధించిన విజయాలను విద్యార్థులు మరియు అధ్యాపకులు సాధించిన ఉత్తీర్ణత మరియు విజయాలను కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. తదనంత కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని అదే విధంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రపంచీకరణలో భాగంగా అనేక ఉన్నత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వాటికి కావలసింది నైపుణ్యాలు అని గుర్తు చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుడు కవి గాయకుడు నల్ల నరసింహ దాదాపు గంటసేపు తన మాటలు పాటలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, కళాశాల సాంస్కృతిక విభాగాధిపతి రాకేష్ భవాని, నాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.ఎస్.ఆర్ కృష్ణ, కళాశాల వ్యాయామ విభాగాధిపతి నరసింగరావు, ఐ.క్యు. ఏ.సి. కో-ఆర్డినేటర్ ఎన్.సురేష్, అధ్యాపకులు జీ.రవికుమార్, డాక్టర్ రమేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భావసంగ్ మహారాజ్ , మ్యారామా భవాని పేర్లని విస్మరిస్తూ దుశ్చర్యలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి

**మాకుల జాతర మజ్జిదేవేర్ జాతర - మజీర్ హాట్ పోస్టర్లు ఆవిష్కరణ**

**మాకుల (లంబాడీ కుల) గోర్ మాటీల ఆత్మ గౌరవ సదస్సు ను జయప్రదం చేయండి**

**భావసంగ్ బావా పేరును అలాగే మ్యారమా భవానీ పేరును ఉన్న పేర్లతో కొనసాగించాలి**








ఖమ్మం :(నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 13,ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ మాట్లాడుతూ భావసంగ్ మహారాజ్ మరియు మ్యారామా భవాని పేర్లని విస్మరిస్తూ మరిపెడ మండల మాకుల తండా మాకుల దేవాలయ దేవాదాయ శాఖ అధికారులు చేసిన దుశ్చర్యలను ఖండిస్తూ మాకుల జాతర మజ్జిదేవేర్ జాతర - మజీర్ హాట్ అనే పేరుతో ముద్రించబడ్డ పోస్టర్లను ఆవిష్కరించారు . 15-04-2026 బుధవారం ఉ॥ 10:30 ని॥ల నుండి 11:59 ని॥ల వరకు జాతి గురువులచే సాతి భవాని , 6 గురు జాతి గురువుల భోగ్ (ధప్కార్) మాకుల (లంబాడీ కుల) గోర్ మాటీల ఆత్మ గౌరవ సదస్సు ను నిర్వహిస్తున్నామని కావున బాడీ/బంజారా / గోరోమాటీ (విద్యార్థి, ఉద్యోగ, ప్రజా, రాజకీయ, బావోజి) సంఘాలు భాగస్వామ్యంతో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . మాకులా దేవాలయ నిర్మాణ మరియు భూమి దాతల మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి చెప్పిన విధముగా పోయిన సంవత్సరం ఏప్రిల్ 9వ తారీకున మ్యారమా భవానీ విగ్రహ ప్రతిష్ట ఆయన చేతుల మీదుగా చేయడం జరిగింది . కానీ ఇప్పటి వరకు గుడి మీద ఎలాంటి శిలాఫలకం కూడా లేకపోవడం శోచనీయం అని అన్నారు . బ్రహ్మోత్సవాల సందర్భముగా మాకుల తండా మాకుల దేవాలయ దేవాదాయ శాఖ అధికారులు చేసిన దుశ్చర్యలను పరిగణంలోకి తీసుకుని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు . ప్రతి ఆదివారం మరియు జాతర సందర్భముగా వేలాది మంది లంబాడీ భక్తులు భావసంగ్ బావను దర్శించుకొని మొక్కులు చెల్లించి భోగ్ భండార్ కార్యక్రమం చేస్తారు . అలాగే పక్కనే ఉన్న మ్యారామ భవానికి యేట పోతులను కోసి మొక్కులు చెల్లిస్తారు . ఇక్కడ కేవలం భావసంగ్ బావా కోసం , మ్యారమా భవాని కోసం మాత్రమే లంబాడీలు వస్తారు కనుక వారి మనోభావాలు దెబ్బ తీయకుండా అలాగే ఇతర కులాల భక్తుల మనోభావాలు కించపరచకుండా భావసంగ్ బావా పేరు ను అలాగే మ్యారమా భవానీ పేరును ఉన్న పేర్లతో పాటుగా కొనసాగించాలని పత్రిక ముఖంగా అభ్యర్థించారు . ఈ కార్య క్రమం లో లైవ్ అడ్వకేట్ విభాగ రాష్ట్ర కార్య దర్శి భూక్యా హరి నాయక్ , బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర నాయకులు బానోతు లింగా నాయక్ , లైవ్ భద్రాద్రి జోనల్ కోఆర్డినేటర్ జాదవ్ మంగీలాల్ , జిల్లా అడ్వకేట్ విభాగ సెక్రటరీ మణి మాల , బ్లూ ఇండియా పార్టీ జిల్లా నాయకులు హరి నాయక్ , లైవ్ డోర్నకల్ నియోజక వర్గ అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ , పాలేరు నియోజక వర్గ అధ్యక్షులు శోభన్ నాయక్ , సేవాలాల్ సేన నియోజక వర్గ ఇంచార్జీ నరేష్ నాయక్ , లైవ్ బావోజీల సంఘ రాష్ట్ర నాయకులు బానోతు సీతారామ్ నాయక్ , లైవ్ మరిపెడ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్ లు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తుమ్మల యుగంధర్



ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఏప్రిల్ 13:ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన అన్ని విద్యార్థులకు తుమ్మల యుగంధర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల, సమయపాలనతో సాధించిన ఈ విజయము మీ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అలాగే, ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయాలను సాధించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని తుమ్మల యుగంధర్ గారు ఆకాంక్షించారు.

# యువత ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి**

**మహేశ్వరం డివిజన్ ఏసిపి జానకి రెడ్డి**



మహేశ్వరం ఎప్రిల్ 13 (నగరనిజం) :అనుమానాస్పద వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా మెలగాలని మహేశ్వరం ఏ సి పి జానకి రెడ్డి పేర్కొన్నారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దావూద్ గూడా గ్రామంలో గ్రామస్తులకు సైబర్ క్రైమ్, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై సోమవారం కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ హనుమంత నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీబీ జానకి రెడ్డి మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లపై క్లిక్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అలాగే బ్యాంకు వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ఇలాంటి దురాచారాలకు దూరంగా ఉండాలని యువతను ప్రత్యేకంగా సూచించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతూ, ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంపీడీవో సరిత, ఉపసర్పంచ్ ఆర్ తేజా నాయక్. ఎస్సై పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి ఒక్క పైసా తీసుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్**

**అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి**

**చిల్లర రాజకీయాలతో ఇబ్రహీంపట్నం అభివృద్ధిని వెనక్కి నెట్టొద్దు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : ఫార్మాసిటీ గ్రామాల రైతుల నుండి ఒక్క పైసా తీసుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనపై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, ఘాటైన సమాధానం ఇచ్చారు. గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని మంచిరెడ్డి స్పష్టం చేశారు. తనపై ఫార్మాసిటీ వ్యవహారంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. ఫార్మాసిటి గ్రామాల రైతుల నుంచి ఒక్క పైసా అయినా నేను తీసుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి నేను వస్తాను... నువ్వూ అక్కడికి రావాలి. ప్రజల మధ్యే ఈ విషయాన్ని తేల్చుకుందాం.. అంటూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సూటిగా సవాల్ చేశారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే ఏమి చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత ఆరోపణలతో రాజకీయాలు చేయడం తగదని హెచ్చరించారు. దేవుళ్ళ పేరు చెప్పుకొని వసూళ్లు చేస్తే దేవుడు క్షమించడని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ గురించి కానీ, కేటిఆర్ గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి లేదన్నారు. ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి గత రెండున్నర సంవత్సరాలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చేసిందేమిటో ప్రజలకు చెప్పాలన్నారు. ఐటీ రంగాన్ని అన్ని సంస్థలను బ్రహ్మాండంగా తీర్చిదిద్దిన విజన్ ఉన్న నాయకుడు కేటిఆర్ అని గుర్తు చేశారు. అలాంటి కేటిఆర్ పై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులపై అవాకులు,చివాకులు మాట్లాడితే పాతీరేస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, తదితరులున్నారు.

## ' అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి '

**బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు రవీందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం) : డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు డి.రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను, మహిళా హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ, తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని అన్నారు. ప్రపంచ మేధావి ఆయన అని కొనియాడారు. భారత రాజ్యాంగం అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల భిక్షపతి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, పొట్టి గణేష్, సభ్యులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## సంగారెడ్డి బైపాస్‌రోడ్‌లో 5చోట్ల జంక్షన్‌లు ఏర్పాటు

**జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి**

**ఐబి జంక్షన్, ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ సర్కిల్ జంక్షన్ లో పర్యటించి హెచ్‌యండిఏ అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి**





సంగారెడ్డి ఏప్రిల్ 13 (నగరనిజం న్యూస్ )సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని హెచ్‌యండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు కానున్నాయి. హెచ్‌యండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తా ను పరిశీలించారు. జంక్షన్ లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, జంక్షన్ ల లో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్‌ల ను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని హెచ్‌యండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచెలా జంక్షన్‌ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధుల ను ఆదేశించారు. జంక్షన్ లు ఏర్పాటు విషయం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎవీణూ అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , హెచ్‌యండిఏ ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి**

**గ్రామ సర్పంచ్ ముండ్రాతి లక్ష్మీ కొండయ్య**



గజ్వేల్ మండలం, ఏప్రిల్, 13, (నగర నిజం): కొడకండ్ల గ్రామంలో ని సులోచన మల్లేశం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లును స్థానిక నాయకులతో కలిసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడం చిరకాల కోరిక అని అంతేకాకుండా గతంలో మా అత్తమ్మ కూడా ఇల్లు కట్టుకోవాలని కోరిక ఉండేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన పథకాల ద్వారా ఈరోజు ఇల్లు కట్టుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి, డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గ్రామ సర్పంచ్ ముండ్రాతి లక్ష్మి కొండయ్య, ఉప సర్పంచ్ చిన్నారం జ్యోతి నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ ఖలీల్, మాజీ ఎంపిటిసి అంజి యాదవ్, రిమ్మనగూడ గ్రామ సర్పంచ్ కర్ణాకర్, ఏఎంసి డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి, బాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష విరమింపజేసిన రాజనాల




వరంగల్ ఏప్రిల్ 13(నగరనిజం న్యూస్) కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష విరమించే కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి పోచమ్మ మైదాన్ సెంటర్లో రైతులకు కేంద్రం అన్యాయం చేస్తుందంటూ చేపట్టిన దీక్ష విరమణ కార్యక్రమకి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం ఇక్కడ రైతులను మోసం చేస్తూ విదేశాలలో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ తక్షణమే చీకటి ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆదరణలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజనాల శ్రీహరి అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ యువజన జిల్లా అధ్యక్షులు కొరవి రమేష్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దిలీప్ ಞ್ಸಾ.్. జ.+. ా సప్ప. ఏలియా గౌడ్ తో పాటు నాయకులు వందమంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్కాల సుగుణమ్మ అకాల మరణం బాధాకరం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : అక్కాల సుగుణమ్మ అకాల మరణం బాధాకరం అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ శేరిగూడ గ్రామానికి చెందిన అక్కల సుగుణమ్మ అకాల మరణం తెలిసిందే. సోమవారం మంగళపల్లిలోని ఐరా రిసార్ట్స్ లో అక్కల సుగుణమ్మ దశదిన కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరై ఆమె యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... సుగుణమ్మ మరణం ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సుగుణమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె అందరితోనూ ఎంతో ఆప్యాయంగా ఉండేదని గుర్తు చేశారు. ఆమె మరణం నిజంగా చాలా బాధాకరం అని అన్నారు. ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా రెడ్డి, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

నగరనిజం

14 మంగళవారం,ఏప్రిల్,2026

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు**





రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (67) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--29, ఇతర శాఖలు - 38, మొత్తం 67 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునిటీ కొరత రాకుండా చూడాలని, గురుకులాల్లో, హాస్టల్ లో అర్హత కలిగిన బాలికలందరికి హెచ్ పీ వీ టీకా ఇవ్వాలని సంబంధిత అధికారులకి సూచించారు. అనంతరం 13-04-2026 నుండి 18-04-2026 వరకు జరిగే "అరైవ్ - అలైవ్" రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన జగన్ యాదవ్



కొల్లాపూర్ ఏప్రిల్ 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన గార్డజులజగన్ మోహన్ యాదవ్ ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో 430 మార్కులకు గారు 436 మార్కులు సాధించి కొల్లాపూర్ చరిత్రలో నిలిచిపోయారు. సర్వేల్ భువనగిరి యాదాద్రి ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుతున్న గార్దుల స్వామి యాదవ్ ,లింగమ్మ కుమారుడు జగన్ యాదవ్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి, భువనగిరి యాదాద్రి జిల్లాలో టాపర్‌గా నిలిచారు. ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా, గురుకుల కళాశాల మరియు జిల్లాకు గర్వకారనమని ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు విద్యావంతులు కోరుకుంటూ అభినందించారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్**

**15 మందితో రైతు సంఘం మండల కమిటీ ఎన్నిక**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 ( నగరనిజం ) : రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ డిమాండ్ చేశారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో రైతు సంఘం నాలుగవ మండలం మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ హాజరై మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టే రైతన్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. అదేవిధంగా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాలు చాలా గొప్ప అని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో దోపిడీలను అరికట్టి, రైతులకు న్యాయం చేసే విధంగా ఎప్పటికప్పుడు రైతు సంఘం అండగా ఉంటుందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అంతరం నూతన మండల కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మండల బాలరాజ్, కార్యదర్శిగా తావు నాయక్, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, మండల బాషయ్య, సహాయ కార్యదర్శులుగా ఐలయ్య, గడ్డం యాదగిరి, కమిటీ సభ్యులుగా అర్చన నరసింహ, కంబాలపల్లి శీను, పొడుగు శీను, రామ్ రెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముసలయ్య, వెంకటయ్య, జగన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి)లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేక అభినందించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 13(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)లో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను సోమవారం నాడు కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులకు చాక్లెట్లు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. కష్టపడి చదివి భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారికి సూచించారు.విద్యార్థినులు సాధించిన విజయాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం విజయవంతం

**టిపిసిసి జనరల్ సెక్రటరీ,జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్**

**డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి.**



గద్వాల జిల్లా: నగర నిజం ఏప్రిల్ 13(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని డిసిసి ప్రజాబంగ్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ,గద్వాల జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.. అంతకుముందు నూతనంగా ఎన్నికైన డిసిసి కార్యవర్గ వైస్ ప్రెసిడెంట్లను,జనరల్ సెక్రటరీ లను,సెక్రటరీ లను డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డితో కలిసి టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటి నుంచి కమిటీలోని సభ్యులు వారికి ఇచ్చిన బాధ్యతలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. సభ్యులు డివిజన్ అధ్యక్షులను, డివిజన్ కమిటీలను,బూత్ ఏజెంట్లను,బూత్ కమిటీలను, సోషల్ మీడియా కో-- ఆర్డినేటర్లను నియమించాలని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి డివిజన్?లో జరిగే ఏ కార్యక్రమమైనా ఇన్?ఛార్జీల పర్యవేక్షణలో జరుగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లిపూర్‌లో అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకలులి



రాయికల్ ఏప్రిల్ 13(నగర నిజం ) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న లిడాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్‌లి జయంతి వేడుకలను (ఏప్రిల్ 14 పురస్కరించుకొని) ఒక రోజు ముందుగానే సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు."చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే నినాదంతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతరావు,రతిలాల్, లక్ష్మి, రాజశేఖర్,మహేష్,జీవన్ రెడ్డి శంకరయ్య ఆనంద్ బాలమురళి మల్లారెడ్డి,రజిత,కృష్ణ ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల బాలికలు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

**కేజీబీవీ పాఠశాలకు ఎనబై వేల రూపాయల సామాగ్రిని అందజేసిన ఆర్జెడి ఎం సోమిరెడ్డి**









నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) బాలికలు విద్య, క్రీడలు, సాంకేతికత వంటి అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాసంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి ఆకాంక్షించారు. బాలికల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, సృజనాత్మకత ఎంతో అవసరమని ఆర్జెడి సోమిరెడ్డి పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సోమవారం సందర్శించిన ఆర్జెడి సోమిరెడ్డి, విద్యార్థినుల అవసరాలను గతంలో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో సుమారు రూ.80 వేల విలువైన పలు అవసరమైన పరికరాలను కేజీబీవీ పాఠశాలకు అందజేశారు.అందులో భాగంగా 30 లీటర్ల సామర్థ్యం గల రెండు చల్లని తాగునీటి విద్యుత్ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ కోసం బీపీ కొలిచే యంత్రం, థర్మామీటర్, స్టెతస్కోప్, బరువు కొలిచే యంత్రం వంటి వైద్య పరికరాలను సమకూర్చారు. పాఠశాలలో ప్రత్యేకంగా సిక్ రూమ్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థినుల ఆరోగ్య పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా ఈ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఆర్జెడి సోమిరెడ్డి గతంలో ఈ విద్యాలయాన్ని సందర్శించిన సమయంలో పాఠశాలలో ఉన్న సౌకర్యాల లోపాలను గుర్తించిన ఆయన, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సోమవారం ఆయన స్వయంగా పరికరాలను అందజేసి ప్రారంభించడం విశేషం.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆర్జెడి సోమిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల బాలికలు విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కేజీబీవీలలో చదువుతున్న విద్యార్థినులు సృజనాత్మకత, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, యోగా, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యకలాపాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్యం బలంగా ఉంటేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలమని వివరించారు.బాలికల విద్యాభివృద్ధి ద్వారా సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం పెరుగుతాయని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక పాఠశాలల నుండి కేజీబీవీకి 10 కంప్యూటర్ టేబుల్ లను రానున్న రెండు రోజుల్లో సమకూర్చనున్నట్లు ఆర్జెడి తెలిపారు. అంతకుముందు కేజీబీవీ ఉపాధ్యాయులతో సమావేశమై పలు విద్య అంశాలపై చర్చించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేయల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు.వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత, పాఠశాల సిబ్బంది, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినులు తమకు అందించిన సదుపాయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆర్జేడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవే మా లక్ష్యం ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన

### వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### అధికారులకు డిసిఆర్బి డీఎస్పీ ఏ, బాలాజీ ఆదేశాలు





వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్–13 :(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ గారికి వినిపించారు.ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యత.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ముందుకు తీసుకురావాలని ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసుశాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ప్రజలు పోలీసుశాఖపై నమ్మకం ఉంచి, సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా లక్ష్యమని డిఎస్పీ అన్నారు.03 – భూవివాదాలపై ఫిర్యాదులు,03 –పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు

# మాతృదేవోభవ,సంఘమిత్ర సంస్థలాఅద్వర్యంలో అన్నదాన మహాయజ్ఞం ప్రారంభం



మేడ్చల్(కీసర)ఏప్రిల్ 13(నగర నిజం) శ్రీ రామలింగేశ్వర కాలనీ, కుందనపల్లి కీసరి మాతృదేవోభవ సత్సంగ్ మరియు సంఘమిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో సహస్ర అన్నదాన యజ్ఞం ప్రారంభమైంది.– మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు ఈ కార్యక్రమానికి విచ్చేసి, ప్రతి శుక్రవారం సత్సంగ్ కార్యక్రమాలు ఘనంగా జరగాలని, అన్నదానం ఎంతో పవిత్రమైనదని ప్రశంసించారు.– అధ్యక్షురాలు డాక్టర్ శివలింగ నాగ విజయలక్ష్మి కీసరలో ఈ మహాయజ్ఞం ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు, దేశవ్యాప్తంగా అన్నదాన యజ్ఞం కొనసాగుతుందని తెలిపారు. మాతృప్రేమ ప్రచారం గురించి సమాజానికి తెలియజేస్తామన్నారు– ఈ కార్యక్రమంలో ఏకాదశి రుద్రాభిషేకం, కె.వి.ఎన్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. విజయ కనకదుర్గ, విజయ్, నాగభూషణం, అల్లాజి, వేణు పాల్గొన్నారు.

# పాలమూరు అనిముత్యాలు ఇంటర్ ఫలితాల్లో కల్వకుర్తి విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంక్



నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 13 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కు చెందిన ఇంటర్ విద్యార్థిని అయిల్ రిషిత ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 479 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది. హైదరాబాద్ అశోక్ నగర్ లోని ప్రజ్ఞా ఐఎఎస్ అకాడమీలో హెచ్ ఈ సి ఫస్టియర్ చదువుతున్న రిషిత సివిల్స్ సాధనే లక్ష్యంగా ముందుకు దూసుకుపోతుంది.గత ఐదు సంవత్సరాల నుండి హైస్కూల్ క్లాస్ లో తానే ఫస్టు ర్యాంకింగులతో ఉంది. గత సంవత్సరం పది ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించింది. ఇప్పుడు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది. ఈ సందర్భంగా క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని స్టేట్ మూడవ ర్యాంక్ సాధించిన రిషిత ప్రతిభను చూసి తల్లిదండ్రులు లెక్చరర్ సదానందం గౌడు ,భాగ్య ,గ్రామస్తులు ,విద్యావంతులు, మేధావులు శుభాకాంక్షలు తెలుపి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ పై నిరాపరణ ఆరోపణలను ఖండిస్తున్నాం -బీసీ పొలిటికల్ ఫ్రంట్




మొయినాబాద్, 13 ఎప్రిల్ (నగర నిజం): అబ్కారీ శాఖలో జరుగుతున్న తంతాంగాన్ని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. నిన్న మొన్న కమీషనర్ హరి కిరణ్ గారి దూషణ వల్ల మనస్తాపానికి చెందిన అంటూ ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అసత్య ఆరోపణలు సరినవి కావని బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఖండిస్తున్నాం.ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో... రాష్ట్ర కన్వీనర్..ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్,వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్,, కన్వీనర్లు అంబాల నారాయణ గౌడ్,, బైరు శేఖర్, బీసీ జన సైన్యం అధ్యక్షుడు సింగం నగేష్ గౌడ్ లతో కలిసి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ.నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్, అగ్ర కులానికి చెందిన సోమిరెడ్డి బహుజనధికారి హరి కిరణ్ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. సోమిరెడ్డి తన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో అనేక ఆరోపణన లు కోకొల్లలు .తన 30 ఏండ్ల సర్వీసులో తాను తన క్రింది స్థాయిలో ఎంతో మందిని ఇబ్బందులకు గురిచేసారు.

ఉదా: ఆ ప్రాంతంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణాలు ఎవరు?ఇప్పటికీ దానిమీద విచారణ ఎందుకు జరపలేదు. ఎవరు బాధ్యులు తేల్చకపోవడం వెనుక ఉన్న సూత్రధారులు పాత్రధారులు ఎవరు. బిసి,ఎస్సీ, ఎస్టీ కులాలకు అండగా నిలుస్తున్నందుకే ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ పై అగ్రకుల అధికారులు కుట్రలకు తెర లేపారని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్ ఆరోపించారు. నిజాయితీగా పని చేస్తూ ఎక్సైజ్ ఆదాయం పెంచడంలో, గౌడ జాతి ఎక్స్గ్రేషియా చెల్లింపుల్లో కమీషనర్ గా హరికిరణ్ కృషి మరువలేనిదన్నారు. ఇటీవల ఎక్సైజ్ కానిస్టేబుల్, ఇతర ఉద్యోగుల బదిలీల్లో నిజాయితీగా వ్యవహరించడం అగ్రకులాలకు కంటగింపుగా మారిందని అన్నారు. వారి ఆగడాలు, వారి సిఫారసులను పక్కన పెట్టినందుకే నేడు అందరూ ఒక్కటై కమిషనర్ పై ఆరోపణలకు దిగారని చెప్పారు. ఉత్తరాదికి చెందిన సోమేశ్ కుమార్, అకుల్ సబర్వాల్ లను అడ్డుపెట్టుకొని గీత వృత్తిపై దాడులు జరిపించిన వందలాది కల్లుగీత సొసైటీలను రద్దు చేసి కల్లుగీత కార్మికులను జైలు పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీనీ మరువబోమన్నారు. ప్రస్తుతం వీరే హరికిరణ్ ను ఆంధ్ర వ్యక్తిగా మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి అసత్య ఆరోపణలు చేస్తున్న సోమిరెడ్డి పై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాకు చెందిన 17 లిక్కర్ తయారీ సంస్థలు డిస్టరీలు అగ్రకులవి కావా మరి వాటి పట్ల మీ వైఖరి ఏంటితెలంగాణలో బహుజన ఆఫీసర్లకు అండగా ఉంటామని చెప్పారు. నిన్న మొన్న జరిగిన కానిస్టేబుల్ సాధారణ బదిలీలో పారదర్శకంగా పైరోలకు రికమండేషన్లకి తావులేకుండా ప్రతిభ , సిన్సియారిటి తో పాటు సీనియారిటీ ప్రకారం బదిలీలు చేపడితే మీకు వచ్చే లాభాలు , మీకు నచ్చిన ప్లేస్ లలో మీ అనుచర అధికారుల కోసం అడ్డు ఉన్నదని హరికిరణ్ మీద ఒక పార్టీ నేతలు ఒక మీడియా సంస్థ కుట్ర గా భావిస్తున్నాం. ఆంధ్రకు చెందిన మెగా కృష్ణారెడ్డి తెలంగాణలో కాంట్రాక్టులు చేయొచ్చుగానీ, ఆంధ్రకు చెందిన బహుజన బిడ్డ తెలంగాణలో అధికారిగా పనిచేయడం తగదని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బహుజన అధికారులపై అగ్రకుల రాజకీయ నాయకులు వివక్ష వివక్షతను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుసంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు స్పందించడం లేదు శాఖాపరమైన విచారణ ఎందుకు జరపాలని డిమాండ్ చేశారు.

# ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌ను సందర్శించిన జపాన్ ప్రతినిధుల బృందం





ఇబ్రహీంపట్నం , ఏప్రిల్ 13 ( నగరనిజం ) : ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో జపాన్ ఎడ్యుకేషన్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ (జేఈసీఐ) ప్రతినిధి బృందం సందర్శన జఅద్యా రంగంలో అంతర్జాతీయ సహకారానికి కొత్త ఊపును తీసుకొచ్చింది. భారత––జపాన్ విద్యా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. ఈ ప్రతినిధి బృందంలో అడ్వైజర్ అకిరా కురియామా జేఈసీఐ ప్రెసిడెంట్, సీఈఓ కెప్టెన్ రాజ్ అధికారి, డైరెక్టర్ –– ప్లేస్‌మెంట్స్ ఆదిత్య చప్పారియా, జపాన్ ప్రతినిధి, అడ్వైజర్ హిరోఆకి అదాచి, హీకో చైర్‌పర్సన్ సుయోషి త్సుకాసా, సెటు యమాటో కో. లిమిటెడ్ ప్రెసిడెంట్ మరియు జపాన్ కరాటే అసోసియేషన్ వైస్ చైర్మన్ కజునారి మత్సుమోటో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు పోలా మాట్లాడుతూ... ఈ భాగస్వామ్యం ద్వారా మా విద్యార్థులు గ్లోబల్ అవకాశాలకు మరింత సన్నద్ధమవుతారని చెప్పారు. జపాన్‌లోని క్రమశిక్షణ, ఆవిష్కరణ, అత్యుత్తమత వంటి విలువలు మా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కెప్టెన్ రాజ్ అధికారి మాట్లాడుతూ, ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌తో భాగస్వామ్యం చేయడం మాకు ఆనందంగా ఉందని, ఇలాంటి సహకారాలు విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవం, నైపుణ్యాభివృద్ధి మరియు సాంస్కృతిక పరిచయాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సమావేశం ద్వారా గ్లోబల్ లెర్నింగ్, సాంస్కృతిక మార్పిడి మరియు భవిష్యత్‌కు అనుగుణమైన విద్యా విధానాలపై పరస్పర అవగాహన పెరిగింది. విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచే కొత్త కార్యక్రమాలకు ఇది దారితీసే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన ప్రముఖులు, సిఎండి సిరీష్ తుర్లపాటి, అడ్వైజర్, కో–ఫౌండర్ (ఎడ్యుకేషన్ మెంటరింగ్ ఇండియా) అన్నపూర్ణ చింతలూరి, డైరెక్టర్ నవ్య పోలా, ఎడుప్రెన్యూర్ హనీష్ యు, దుపాగో వెంచర్స్ సీఈఓ సందీప్ కె, సురారం క్యాంపస్ ప్రిన్సిపల్ మీనాక్షి, సాగర్ రోడ్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ చారు ధింగ్రా తదితరులు పాల్గొన్నారు.


# నో -హెల్మెట్ ..నో ఎంట్రీ నందగోకుల్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






మెదక్ బ్యూరో :నగర నిజం :ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లాలో ఉన్న 492 గ్రామపంచాయతీలలో గ్రామ సభల ద్వారా అరైవ్‌బి అలైవ్ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు...నిజం పేట మండలం నందగోకుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు వినూత్నంగా నో ఎంట్రీ బినో హెల్మెంట్ నందగోకుల్ అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు...ఈ కార్యక్రమనికి మెదక్ కలెక్టర్ ప్రతీమా సింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా హాజరుయ్యారు..వారికి గ్రామస్తులు పూలు చళ్ళతుఘన స్వాగతం పలికారు..అనంతరం హెల్మెంట్ లు పెట్టుకుని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగ్రామ ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా నంద గోకుల్ గ్రామస్తులు చేసిన ఆలోచన బాగుందని జిల్లా ప్రజలు అందరు నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో నో హెల్మెంట్ బినో ఎంట్రీ అనే కార్యక్రమన్ని చెపట్టాలని కలెక్టర్ సూచించారు... ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు.మెదక్ ఎస్పీ డి. వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,70,000 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందితే.. తెలంగాణలో 7000 మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. మెదక్ జిల్లాలో హత్యలు అత్యాచారాలు మెదక్ జిల్లాలో సంవత్సరంలో 30 జరిగితే.. రోడ్డు ప్రమాదాల ద్వారా350 మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు....రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర కారణాలవల్ల చాలామంది మృత్యువాత పడుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు... హెల్మెట్ వాడకం పై ఓ కానిస్టేబుల్ మిమిక్రీ అందర్నీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ సర్పంచ్ పాతూరు భాను , ఎంపీడీవో రాజిరెడ్డి, సీఐ వెంకటరా రాజా గౌడ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సంబంధిత పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ -జగ్జీవన్ రామ్ ఆశయాలతో ముందుకు సాగుదాం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఏప్రిల్ 13 (నగర నిజం): హస్తినాపురం డివిజన్ పరిధిలోని లక్కీ హోటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో కొన్ని రాజకీయ కక్షసాధింపు చర్యలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో ఇతర ప్రాంతాల్లో ఆరు విగ్రహాలు నెలకొల్పినా ఎలాంటి అడ్డంకులు రాలేదని, కానీ ఇక్కడ మాత్రం కొన్ని ఇబ్బందులు సృష్టించారని విమర్శించారు. అన్ని అడ్డంకులను ఎదుర్కొని విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో కక్షసాధింపు ధోరణిని విడిచిపెట్టి సమన్యాయం పాటించాలని సూచించారు. విగ్రహాలపై ఎవరైనా అవాంఛనీయ చర్యలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటి నుంచి ఈ చౌరస్తాను “నందనవనం అంబేద్కర్ చౌరస్తా”గా పిలుద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్, నాగిరెడ్డి, నర్సింహా, కింగ్ మధు, గోపి మధు, రాజు గౌడ్, అనిత, మేడి యాదగిరి, పర్వతాలు, కృష్ణ, రెడ్డిమాల కృష్ణ, శ్రీశైలం, అయాజ్, శివ, వెంకట్, దయ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో బడిబాట కార్యక్రమం నిర్వహణ




రాయికల్ ఏప్రిల్ 13 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉప సర్పంచ్ కుమారులు స్నేహిత్ రెడ్డి, తన్విష్ రెడ్డిలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. మిగతా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలకల్ తైపచారి వేలం రూ. 10.72 లక్షలకు పూర్తి

**గ్రామస్థుల మధ్య ఆందోళనల మధ్య సాఫీగా వేలంపాట**



మెదక్ బ్యూరో: నగర నిజం :మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ కలకల్‌లో తైపచారి (త్రైభజన) వేలం బుధవారం నిర్వహించగా, మొత్తం రూ. 10 లక్షల 72 వేలలకు అత్యధిక ధర పలికింది. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు రూ. 4.72 లక్షల మేర పెరుగుదల నమోదైంది.చిర్ల ఇంద్రసేన యాదవ్‌కు హక్కులుగ్రామానికి చెందిన చిర్ల ఇంద్రసేన యాదవ్ ఈసారి అత్యధిక ధరకు వేలాన్ని దక్కించుకున్నారు. గతంలో కన్నా భారీగా ధర పెరగడం గమనార్హం.12 మంది పాల్గొనగా తీవ్ర పోటీగ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మద్దూరి నవ్యా నాగరాజు గౌడ్ అధ్యక్షతన, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కార్యదర్శి ప్రియాంక ఆధ్వర్యంలో వేలంపాట జరిగింది. మొత్తం 12 మంది డిపాజిట్లు చెల్లించి పోటీలో పాల్గొన్నారు.స్థానికులకు ఇవ్వాలంటూ ఆందోళనవేలం ప్రారంభానికి ముందు గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు స్థానికులకే కాంట్రాక్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. దీనిపై స్పందించిన సర్పంచ్, అధికారుల మార్గదర్శకాల ప్రకారమే చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు.అనంతరం సాఫీగా వేలంఆందోళనల తర్వాత వేలంపాట సజావుగా కొనసాగి, ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నడిచిన అనంతరం చిర్ల ఇంద్రసేన యాదవ్ విజయం సాధించారు.సన్మానంవేలం ముగిసిన అనంతరం సర్పంచ్ నవ్యా నాగరాజు గౌడ్, కార్యదర్శి ప్రియాంకతో పాటు సభ్యులు, నాయకులు కలిసి విజేతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి ఘణాపూర్‌లో ప్రభుత్వ అధికార లాంచనాలతో నర్సప్ప అంత్యక్రియలు





నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 13:రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నర్సప్పకు పోలీసు శాఖ అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.బషీరాబాద్ మండలం రెడ్డిగణాపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నర్సప్ప(35) యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ సమీపంలోని బ్రిడ్జి గుంతలో పడి మృతి చెందిన సంగతి విదితమే.సోమవారం సాయంత్రం రెడ్డిగణాపూర్‌లో నర్సప్ప అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసు శాఖ నుంచి అధికారులు, సిబ్బంది పాల్గొని అధికార లాంచనాలతో నివాళులు అర్పించారు. అదేవిధంగా నర్సప్ప అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు బందువులు, మిత్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తుది వీడ్కోలు పలికారు.

# దోమల నివారణలో ప్రభుత్వ వైఫల్యంపై నిరసనగా చైతన్యపురిలో ఫాగ్గింగ్






ఎల్బీనగర్, ఏప్రిల్ 13 (నగర నిజం): దోమల నివారణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి స్వంత నిధులతో ఫాగ్గింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ పర్యవేక్షణలో ఓల్డ్ మారుతి నగర్, న్యూ మారుతి నగర్ కాలనీలలో ఫాగ్గింగ్ చేపట్టారు. దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం సమయానికి స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్, రమేష్, జలంధర్, శ్రీధర్, అఖిల్, కృష్ణ, వీరబాబు, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



